తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం 23 మార్చి 2026
పేజీలు : 8
Follow :



## ఎండల సెగ.. చికెన్ సెగ

**మాడుగులపల్లిలో కోడి ధర పైపైకి**

**సామాన్యుడికి అందనంత ఎత్తులో కిలో చికెన్!**

**మాడుగులపల్లి, మార్చి 22 ( జనంసాక్షి ):** వేసవి భానుడి భగభగలకు తోడు, చికెన్ ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో చికెన్ ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత వారం రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తున్న ధరలు, ఆదివారం నాటికి సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి.

**రికార్డు స్థాయిలో ధరలు**

మండల కేంద్రంలోని వివిధ చికెన్ విక్రయ కేంద్రాలలో ఆదివారం నాడు స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో ?360 గా నమోదైంది. సాధారణంగా ?240 నుండి ?260 మధ్య ఉండే ధర, ఒక్కసారిగా ?100 వరకు పెరగడం గమనార్హం. లైవ్ కోడి ధర కూడా కిలో ?180 నుండి ?200 వరకు పలుకుతోంది.

ధరల పెరుగుదలకు కారణాలు ఎండల తీవ్రత మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరగడంతో కోళ్ల ఫారాల్లో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో మార్కెట్‌కు కోళ్ల సరఫరా భారీగా తగ్గింది.

శుభకార్యాల సీజన్ ప్రస్తుతం వివాహాలు, ఇతర శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ పెరిగింది. పవిత్ర రంజాన్ మాసం కావడంతో మార్కెట్‌లో చికెన్ వినియోగం పెరగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణమని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. ఆదివారం పూట ముక్క లేనిదే ముద్ద దిగని మాంసాహార ప్రియులు, ఈ ధరల పెరుగుదలతో బెంబేలెత్తిపోతున్నారు. కిలో కొనేవారు అరకిలోతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఇంకా ముదిరితే, సరఫరా మరింత తగ్గి ధరలు ?400 మార్కును దాటే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ప్రజావాణి కి అధికారులు సకాలంలో హాజరు కావాలి : తహసిల్దార్ నరేష్



**మణుగూరు మార్చి 22 (జనంసాక్షి):** మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించ నున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండలాధికారులు సకాలంలో హాజరుకావాలని మణుగూరు మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తహసిల్దార్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నాంపల్లి, మార్చి 22 (జనంసాక్షి)** మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన బొమ్ము బక్కయ్య కు 9000, మావిళ్ళ మౌనిక కు 36, 000 సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గౌరవ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకిశాల గ్రామ మాజీ సర్పంచ్ భాషిపాక రామన్న. లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు..!

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మిషన్ భగీరథ అధికారులు
- పైప్ లైన్ కు మరమ్మత్తు చేపించాలని కోరుతున్న ప్రజలు



**పి.ఏ.పల్లి,మార్చి 22(జనంసాక్షి)** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించే లక్ష్యంగా తెలంగాణ రాష్టంలో మిషన్ భగీరథ పథకం ప్రతిష్టాత్మంగా తీసుకొచ్చారు.తాగునీటి సరఫరా పథకం అధికారుల నిర్లక్ష్యంతో మంచినీరు వృధాగా పోతున్న కూడా మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు నెలల నుండి తాగునీరు వృధాగా పారి, మురుగు నీరుగా తయారయింది.ఇదెక్కడో కాదు నిత్యం అంగడి పేట గ్రామ ప్రజలు తిరిగే అంగడిపేట క్రాస్ రోడ్డుకు కూతవేటు దూరంలో ఉన్న రైతు వేదిక సమీపంలో రోడ్డుకు ఇరువైపుల మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయి.చాలా రోజుల నుండి మిషన్ భగీరథ నీరు వృధాగా పోతుండడంతో మంచినీరు మురుగునీరుగా మారి దుర్వాసన వస్తుంది. అంగడిపేట గ్రామ ప్రజల నివాస గృహాల మధ్య నీరు వృధాగా పోతుండడంతో దోమలు వ్యాప్తి చెంది,ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది.అదే విధంగా మిషన్ భగీరథ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు పైప్లైన్ కు మరమ్మతులు చేసి మంచినీటి వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## బార్ కౌన్సిల్ సభ్యునిగా సాముల రాంరెడ్డి ఘన విజయం

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** జనవరి 30 తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసిన హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ దీర్ఘకాలిక మాజీ అధ్యక్షులు సాముల రాంరెడ్డి ఆదివారం ఘన విజయం సాధించారు. హుజూర్ నగర్ చరిత్రలోనే మునుపెన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా ఈ ప్రాంతం నుండి రాంరెడ్డి బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించారు. ఆయన సుమారుగా మూడు దశాబ్దాల పాటు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆయన ఆ పదవికి రాజీనామా చేసి బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికలలో పోటీ చేశారు. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లో 92 మంది న్యాయ వాదులు ఓటు హక్కును కలిగి ఉండగా అందులో 71 మంది న్యాయ వాదులు రాంరెడ్డి కి అనుకూలంగా ఓట్లు వేశారు. రాంరెడ్డి కి అను కూలంగా వేయబడిన మరొక 08 ఓట్లు చెల్లుబాటు కాలేదు. అవి చెల్లుబాటు అయినట్లయితే రామ్ రెడ్డికి 79 ఓట్లు లభించి ఉండేవి. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ తో పాటుగా కోదాడ, ఖమ్మం, సూర్యాపేట మిర్యాలగూడ, నల్లగొండ తదితర బార్ అసోసియేషన్లు పూర్తిగా రాంరెడ్డి కి మద్దతు ప్రకటించి ఓట్లు వేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ లలో రాంరెడ్డి కి అనుకూల పవనాలు వీచటముతో అతని గెలుపు నల్లేరు మీద నడకలాగ అయింది. కాగా అతని గెలుపు పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ల సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎస్సీల సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా



**కొండమల్లేపల్లి, మార్చి 22 (జనంసాక్షి):** ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వేలాది మంది త్యాగాలు, అలుపెరగని ఆశయాల ఫలితంగా ఏబీసీడీ వర్గీకరణ నావ తీరం చేరుకున్నది. ఎస్సీ వర్గీకరణ విషయంలో విజయం సాధించినప్పటికీ యావత్ మాదిగ సమాజం నిరంతరం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్సీలపై ఉంది. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలను, జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన వాటాను సాధించుకునేందుకు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మరో చారిత్రాత్మక పోరాటానికి సమయం ఆసన్నమైంది ప్రభుత్వాలు మారాయి కానీ మాదిగల తల రాతలు మాత్రం మారలేదు. గత ప్రభుత్వాల మోసాలను తిప్పికొట్టి, మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగ జాతికి నేడు నిరాశే ఎదురవుతోంది. చేవెళ్ల డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలు నీటి మూట లయ్యాయి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభయ హస్తం ఎక్కడ అని మాదిగ జాతి ప్రశ్నిస్తోం దన్నారు. 12 లక్షల ఆర్థిక సాయం హామీ ఏమైంది, నిధులు లేని ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించారు కానీ నిధుల ఊసే లేదు. భూముల దోపిడీ, లీడ్ క్యాప్ భూములు, దళితుల అసైన్డ్ భూములు నేడు అన్యాక్రాంతం అవుతున్నాయి. నిరుద్యోగ మోసం రుణాల పేరుతో అప్లికేషన్లు చేయించుకుని, నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. మిత్రులారా మన వాటా మనం అడిగితేనే వస్తుంది. పోరాడితేనే దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు రామంజి సైదులు మాదిగ, జిల్లా నాయకుడు కొండేటి మధు దేవరకొండ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య, మండల నాయకులు చెన్నకేశవులు, అనిల్, గుణశేఖర్, శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి పంటలను రక్షించాలి

## టీ ఎస్ సివి అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి



**సంస్థాన్ నారాయణపురం. మార్చి 22. ( జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అనేక గ్రామాల్లో పర్యటించి, రైతుల కష్టాలను తెలుసుకున్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మునుగోడు నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి,హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ కొత్తగూడెం గ్రామంలో వరి చేనును పరిశీలిస్తూ ఎండలతో ఎండి పై పంటలు నష్టపోయిన రైతులకు 40 నుంచి 50 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మండల ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి సత్తయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతులకు కోతులు పందులతో చాలా బెడద ఉంది దాన్ని నివారించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఎడ్ల లింగయ్య, వట్టిపల్లి కిష్టయ్య మహిళా సంఘాల నాయకులు వట్టిపల్లి అనిత అనేకమంది రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుకు నిధులెక్కడ? నిర్వాసితుల పరిహారమెక్కడ?

## ప్రభుత్వ తీరును ఎండగట్టిన నర్సింహ



- ❑బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో, నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష ?
- ❑ఈ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండ వివక్షత చూపిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- ❑ఇప్పటికైనా 500 కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలి
- ❑సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

**భువనగిరి రూరల్, మార్చి 22 (జనంసాక్షి)** బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయడంలో, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష ఉన్నదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో ప్రాజెక్టు కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండ వివక్షత చూపిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ విమర్శించి నారు. ఇప్పటికైనా ప్రాజెక్టు పూర్తి కోసం, నిర్వాసితుల నష్టపరిహారం కోసం తక్షణం 500 కోట్ల రూపాయలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం ఇంటింటి సమస్యల అధ్యయనంలో భాగంగా గ్రామంలోని గ్రామ సర్పంచ్ రాంపల్లి కృష్ణ, ఉప సర్పంచ్ అందే మల్లేశం, మాజీ సర్పంచ్ మాకొల్ల సత్యంకు కరపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో అత్యంత కీలకమైన బస్వాపురం ప్రాజెక్టు సుమారుగా 10 మండలాల్లోని లక్ష ఎనబై వేల (1.80) ఎకరాలకు పైగా సాగు భూమికి నీరు అందించేందుకు ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టు కేవలం 500 కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తయితుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో ఒక్క రూపాయి కూడా ప్రాజెక్టుకు విడుదల చేయలేదని విమర్శించారు. ప్రాజెక్టులో ఉన్న ఆ కొన్ని నీళ్లు ఈ ప్రాంతపు రైతాంగానికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు ఆనాడు వైయస్సార్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని తెలుపుతున్నారు కానీ గత ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన ప్రాజెక్టు మిారెందుకు మిగతా పది శాతం నిధులు కేటాయించి పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. పూలు జల్లడం, కొబ్బరికాయలు కొట్టడం కాకుండా అసెంబ్లీలో బస్వాపురం ప్రాజెక్టుకు జరుగుతున్న అన్యాయంపై గలమెత్తి నిధులు వచ్చే విధంగా ఆందోళన చేపట్టాలని జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలను నర్సింహ కోరినారు. ఇప్పటికైనా ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోతున్న రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మాటలను నమ్మకుండా ప్రాజెక్టు పూర్తిసాయి నిర్మాణం కోసం, నిర్వాసితులకు రావలసిన నష్టపరిహారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ పాల్గొన్నారు.

# పొట్లపహాడ్ గ్రామంలో దమయంతి స్వయంవరం నాటకం



**పెన్ పహాడ్ మార్చి 22 (జనం సాక్షి) :** మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి నాట్య కళా మండలి కళాకారులచే ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ తడకమళ్ళ రామచంద్రరావు రచించిన దమయంతి స్వయంవరం నాటకాన్ని నేడు ప్రదర్శించబడుతుందని నిర్వాహకులు బాసంపల్లి యాదగిరి,చల్లా సత్యనారాయణ రెడ్డి లు తెలిపారు ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అంతరించిపోతున్న తెలుగు పద్య నాటకాలకు జీవం పోసి మళ్లీ తెలుగు పద్య నాటకాలను ముందుకు తీసుకుపోవాలనే సంకల్పంతో 30 మంది కళాకారులు ముందుగా ఏర్పాటు చేసిన రిహార్సల్లో శ్రమించి నేర్చుకొని ఈ దమయంతి స్వయంవరం అనే నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు సమస్త ప్రజానీకం ఈ నాటకాన్ని వీక్షించి ఈ నాటకాన్ని జయప్రదం చేయడానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పద్య నాటక కళాకారులు జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు,నారాయణ సత్యనారాయణ రెడ్డి, పద్మావతి,రఘునాథమ్మ, ధనియాకుల సత్యనారాయణ,ప్రభాకర్ రెడ్డి, గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, నరసింహ చారి,నెమ్మాని సాంబయ్య,గురులింగాచారి, దాచేపల్లి లక్ష్మి, కందిమల్ల నాగలక్ష్మి,రాగి భాస్కర చారి, గుండు వెంకటేశ్వర్లు,ఏలె నారాయణ, బాసంపల్లి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి



**పెన్ పహాడ్, మార్చి 21(జనంసాక్షి):** ప్రధమాంధ్ర పాలకులు, నవీనశక సృష్టికర్త, కుమ్మరులకు మూలపురుషుడు శాలివాహన చక్రవర్తి 1948వ జయంతిని కుమ్మర సంఘం నాయకులు నీలకంఠం జయరామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మొదట కుమ్మర సంఘం పెద్దలు నీలకంఠం శ్రీనివాస్, నీలకంఠం వెంకటేశ్వర్లు శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి మొట్టమొదటి తెలుగు చక్రవర్తిగా ప్రసిద్ధికెక్కారని, వారి జయంతిని జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్టుగా తెలిపారు ప్రభుత్వం కుమ్మరులకు కేటాయించిన 148 జీవోను అమలు చేసి శాలివాహన చక్రవర్తి, కుమ్మరి మొల్ల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని కోరారు కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా,విద్యా,వైద్య రంగాల్లో అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు శాలివాహన చక్రవర్తి స్ఫూర్తితో కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం సత్యం, నీలకంఠం మహేష్, నీలకంఠం సురేష్, మహిళ నాయకులు నీలకంఠం మంగమ్మ, నీలకంఠం రేణుక, నీలకంఠం ఝాన్సీ, నీలకంఠం వీరేంద్రనాథ్, నీలకంఠం ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు..

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం


**చిలుకూరు,మార్చి 22 (జనంసాక్షి):** మండలంలోని బేతవోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఇ ఆర్ శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బేతవోలు 24 అవర్స్ టౌన్ ఫీడర్ ఉదయం10:00 నుండి 12:00 గంటల వరకు బేతవోలు గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణం కొరకు ఊఆ/ఓ లైన్ అడ్డు రావడం వల్ల సైడారం వేయుటకు కాంట్రాక్ట్ వర్కర్స్ వస్తున్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని కోరారు.

# గోనెల నాని కి "స్వర్ణనంది" ఉగాది పురస్కారం

## బూర్గంపహాడ్ యువ సామాజిక కార్యకర్తకు రాష్ట్ర స్థాయి గౌరవం








బూర్గంపహాడ్ మార్చి 22 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిస్వార్థ సేవే లక్ష్యంగా, మానవత్వమే తన మార్గంగా ముందుకు సాగుతున్న బూర్గంపహాడ్ మండలానికి చెందిన యువ సామాజిక సేవకుడు గోనెల నాని కి 2026 గాను ప్రతిష్ఠాత్మకమైన "స్వర్ణనంది" ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆదివారం ఖమ్మంలో మొగిలి మరియు ఎస్.ఎస్. ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ఘనమైన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

**- ప్రస్థానం:- అంకితభావంతో కూడిన సేవా.**
బూర్గంపహాడ్ ముదిరాజ్ బజారికు చెందిన గోనెల నాని గత కొన్నేళ్లుగా సమాజహితం కోరి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**- ఆయన చేసిన సేవలు కొన్ని:-**
ప్రాణదాతగా ఇప్పటివరకు 27 సార్లు రక్తదానం చేసి, అత్యవసర సమయాల్లో ఎంతోమంది ప్రాణాలను కాపాడారు. అలాగే యువతను రక్తదానం వైపు ప్రోత్సహించేందుకు పలు శిబిరాలను ఏర్పాటు చేశారు. వరద సహాయక చర్యలు: గోదావరి ఉధృతి సమయంలో వరద బాధితులకు అండగా నిలిచి, వారికి ఆహారం, నిత్యావసర వస్తువులను స్వయంగా పంపిణీ చేశారు.

**- రోడ్డు ప్రమాద బాధితులకు అండగా :-**
ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి 'గోల్డెన్ అవర్'లో ప్రాణాలు కాపాడటంలో ముందుంటున్నారు. కరోనా కాలంలో సాహసోపేతంగా కోవిడ్ మహమ్మారి సమయంలో కుటుంబ సభ్యులే వెనకడుగు వేసిన తరుణంలో, అనాథ మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటారు. అలాగే వరుసగా 50 రోజుల పాటు యాచకులకు భోజన వసతి కల్పించారు.

**- ప్రముఖుల సమక్షంలో పురస్కార ప్రదానం:**
ఈ పురస్కార ప్రదాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, డా. పాలకుర్తి కృష్ణ గౌరవ అధ్యక్షులుగా పాల్గొన్నారు. ప్రముఖ కమెడియన్ మొగిలి గుణకర్ కన్వీనర్‌గా, సినీ నటుడు మరియు గాయకుడు నాగసాయి కో-కన్వీనర్‌గా వ్యవహరించారు. పలువురు ప్రముఖులు పాల్గొని గోనెల నాని సేవలను కొనియాడారు.

**- సంతోషం వ్యక్తం చేసిన గోనెల నాని:**
ఈ పురస్కారం అందుకోవడం తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తన మండలానికి చెందిన యువకుడు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల బూర్గంపహాడ్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నూతనకల్ లో 25న మెగా ఉచిత వైద్య శిబిరం



నూతనకల్ మార్చి22(జనంసాక్షి)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చి 25న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగించుకోవాలని వారు కోరారు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఉచితంగా ల్యాబ్ పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగానే ఇవ్వడం జరుగుతుందని సిహెచ్ఓ చరణ్ తెలిపారు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మండల ప్రజలు పెద్ద మొత్తంలో హాజరై ఉపయోగించుకోవాలని వారు కోరారు.



## బాధిత కుటుంబానికి చేయూత

రామన్నపేట, మార్చి 22 (జనంసాక్షి):
రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన ఏలూరి రవి ఇటీవల హైదరాబాదులో ప్రమాదవశాత్తు మృత చెందాడు. ఆయన కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఇతర వస్తువులను ఆదివారం గ్రామానికి చెందిన నాయకుడు బి ఎస్ గౌడ్ అందజేసి చేయుతనిచ్చారు. రవి పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కూడా చేయనున్నట్లు ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, పుట్టల మహేష్, మేడి సంతోష్, గట్టు బాలు, భూలచ్చి నరసింహ గౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ సత్యసాయి బాబా మండల కన్వీనర్ గా శివకుమార్ నియామకం



కొండమల్లేపల్లి, మార్చి 22 (జనంసాక్షి):
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సత్యసాయి సేవా సంస్థల నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆదేశానుసారం సత్యసాయి జిల్లా ఆధ్యాత్మిక ఇన్చార్జ్ బ్రహ్మానంద రెడ్డి, దేవరకొండ జోనల్ కోఆర్డినేటర్ మహేశ్వరం కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన శివకుమార్ ను సత్యసాయి సేవా సంస్థల మండల కన్వీనర్ గా ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల మండల కన్వీనర్ గా ఎన్నికైన శివకుమార్ మాట్లాడుతూ సత్య సాయి భక్తుడిగా మండల కన్వీనర్ గా గొప్ప అవకాశం ఇచ్చినందుకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సత్య మార్గంలో నడుస్తూ సత్యసాయి సేవలు కొండమల్లేపల్లి మండలంలో మరింత బలోపేతం చేస్తానన్నారు. మండల కన్వీనర్ గా అవకాశం ఇచ్చినందుకు సత్య సాయినాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివయ్య చారి, సమితి కన్వీనర్ వెంకన్న, నగేష్, సీతారాం నాయక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాములవారి లింగోటం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

### చైర్మెన్ గా ఏడుదొడ్ల నర్సిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



నాంపల్లి, మార్చి 22 (జనంసాక్షి)
మండల పరిధిలో గల స్వాములవారి లింగోటం గ్రామంలో గల శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయానికి ఆదివారం సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో దేవాలయ కమిటీని ఎన్నుకోగా ఏడుదొడ్ల నర్సిరెడ్డి ని చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామంలో గల అతి పురతనమైన శివాలయం శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఇక్కడి స్థల పురాణం ప్రకారం వందల సంవత్సరాల క్రితం శంకరాచార్యులు ప్రతిష్టించిన లింగంగా,గతంలో ఈ గ్రామం ఒక అగ్రహారంగా ఉండేది అని చెపుతారు. ఇలాంటి దేవాలయం నేడు శిథిలావస్థకు చేరింది కొంత మంది దాతలు పలు మర్మతులు చేపించినా కానీ నూతన దేవాలయ నిర్మాణం కలగానే మిగిలి పోయింది. ప్రజల ఆకాంక్ష మేరకు నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఎలాగైనా దేవాలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకొని కమిటీ వేసి అధ్యక్షుడిని,కార్యవర్గ సభ్యులను ఎన్ను కోవడం జరిగింది. నూతన చైర్మెన్ నర్సిరెడ్డి మాట్లా డుతూ నా ఎన్నిక సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిజేస్తున్నాను, శివుడి ఆజ్ఞా లేనిదే చీమ అయినా కుట్టదు అంటారు, ఇది కూడా శివ ఆజ్ఞా తోనే జరిగిందని,నను నూతన దేవాలయ నిర్మాణం కొరకు అహర్నిశలు పనిచేస్తాను, దానికి మీరంతా నాకు సహాయ సహకారాలు అందించాలి అని అన్నారు.దేవాలయ కమిటీ బాడీలో ఉపాధ్యక్షుడి గా అమానగంటి నరసింహ రావు, ప్రధాన కార్యదర్శి గోపు యాదయ్య, కోశాధికారిగా మిరియాల రంజిత్ కుమార్,మిగతా బాడీ లో మారగోని శంకర్, కోన్ రెడ్డి ఏడుకొండలు, బెక్కం రమేష్, గోపు వెంకట య్య, నల్ల పు మల్లయ్య, పడగండ్ల శ్యామల, మారగొని యాద య్య, కొమ్ము నరసింహ, జమలాపురి లక్ష్మయ్య, నల్ల పూ సైదయ్య ,నల్లపు రాజశేఖర్ ,కీత హరి నారాయణ, ఆవుల బక్కలయ్య,అంగిరేకుల పాండు, ఇరువెంటి లక్ష్మణ శర్మ,గడ్డి పుల్లయ్య,సురిగి నం ^సింహ, గండికోట వెంకటయ్య, తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక..



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 22 జనంసాక్షి
కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఆదివారం నాడు కొత్తగూడెం భజన మందిర్ సెంటర్లో ఉన్న పద్మశాలి కళ్యాణమండపంలో ఎన్నికల కన్వీనర్ పుట్టా శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.అధ్యక్షులుగా వేముల ప్రసాద్ ఉపాధ్యక్షుడుగా ఇమంది ఉదయ్ కుమార్ కార్యదర్శిగా మాచర్ల శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మాదాసి మాధవ్ రావు ట్రెజరర్ గా కేదాసి నవీన్ ఈసీ మెంబర్లుగా వేముల మధుకర్ సామంతుల నరేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలుఆముదాల వెంకటనరసయ్య , మోతుకూరి ధర్మారావు , కనుకుంట్ల కుమార్, భోగా నారాయణ , చిప్ప శ్రీనివాస్ ఐకి సత్యనారాయణ ఇమంది ప్రసాద్, రాము, హరి కృష్ణ, రాజ్ భరత్ గణేష్ అభినందనలు తెలియజేశారు. ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని పద్మశాలి సంఘ పెద్దలందరూ నూతన కమిటీని కోరారు.





# ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం కొనసాగించాలి




**సూర్యాపేట(జనంసాక్షి):**
ఇది ఉద్యమ నామ సంవత్సరం అని, ఈ ఏడాదంతా ప్రజా సమస్యల పైన సీపీఐ రాజీ లేని పోరాటం కొనసాగించేందుకు సిద్ధంగా ఉండాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బొమ్మగాని ధర్మబిక్షం భవన్ లో జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీ వరకు గడపగడపకు సీపీఐ పేరుతో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి పార్టీ కార్యకర్తలు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు.స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. పంటలు ఎండిపోకుండా రైతులకు నీరు అందేలా అధికారులతో మాట్లాడి వారి ఇబ్బందు లను తొలగించాలని తెలిపారు.ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీల అమలుకై ప్రజలను సమీకరించి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇప్పించాలని అన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పార్టీ కార్యకర్తలు వారదుల్లా నిలవాలని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఇటీవల శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశా నిరాశల మధ్య ఉందన్నారు. కొన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టడం హర్షించదగ్గ పరిణామమే అయినప్పటికీ అనేక పథకాలకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని అన్నారు. ముఖ్యంగా జనాభాలో అధిక శాతం ఉన్న బీసీల సంక్షేమం కోసం కేవలం 12 వేల కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరమని అన్నారు.మే నెలలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకు జరిగే రాజకీయ శిక్ష తరగతుల్లో పాల్గొని జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కార్యకలాపాలు నివేదికను,భవిష్యత్తు కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. కంబాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు, మేకల శ్రీనివాస రావు,యల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, బత్తినేని హనుమంతరావు,బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి పాల్గొన్నారు.



## డీసీసీ జనరల్ సెక్రటరీ మహేందర్ రెడ్డికి ఘన సన్మానం

**రామన్నపేట, మార్చి 22 (జనంసాక్షి):**
ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన తిమ్మాపురం మహేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుండాల నరసింహ నియమితులయ్యారు. ఆదివారం భువనగిరిలో ఉన్న వివేరా హోటల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. వారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం వారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి పున్న జగన్మోహన్,మాజీ సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, తాళ్లపల్లి సత్తిరెడ్డి,పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, గుత్త నర్సిరెడ్డి, శంభాల వెంకన్న తదితరులు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**కోదాడ, మార్చి 22( జనం సాక్షి):**
యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీమ్ అన్నారు. ఆదివారం మాతా నగర్ 27వ వార్డు యూత్ ప్రెసిడెంట్‌గా షేక్ సైదాను నియమించారు. కౌన్సిలర్ షాబుద్దీన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో అజీమ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను గడప,గడపకు తీసుకు వెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సైదాకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాల్, హరీఫ్,కాశీం, మున్నా, బాబ్బు,రహీం, సాయి, శ్రీను,జలాల్, ఉమార్, హనీఫ్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





## పట్టణ అధ్యక్ష ఎన్నికల నామినేషన్ వాయిదా

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల నామినేషన్ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ నెల 23న సూర్యాపేట పట్టణ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధ్యక్ష ఎన్నికల కమిటీ ఈ నెల 21న ప్రకటించిన విషయం తెలిసిందే.కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు.మరలా ఎన్నికల ప్రక్రియ ఎప్పుడూ జరిగేది త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపాలిటీ 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థానానికి వెళ్లే సీసీ రోడ్ నిర్మాణానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెక్కంటి శేఖర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, నాయకులు వెక్కంటి వెంకట్ రెడ్డి, బోళ్ల నాగేందర్ రెడ్డి, బోళ్ల దయాకర్ రెడ్డి, ఆవుల దయాకర్ రెడ్డి, మాదిరెడ్డి కృష్ణారెడ్డి, మందాడి వెంకట్ రెడ్డి, రేగిరెడ్డి సైదిరెడ్డి, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, కనుకు రేణుక, కట్ట నరేష్, చిట్లాంకి యాదగిరి, కెటి అన్నారం మాజీ సర్పంచ్ భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కార్బన్ లక్స్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

**సూర్యాపేట(జనంసాక్షి):**
సొంత తయారీతో వినియోగదారుల అభిరుచి మేరకు అందమైన డిజైన్లలో జువెలరీ తయారు చేసి అందుబాటు ధరలలో అందించడమే కార్బన్ లాక్స్ జ్యువెలరీ సిద్ధాంతమని బిజినెస్ కోఆర్డినేటర్ ముస్త్యాల కిషన్, జనరల్ మేనేజర్ మిహెర్ షా, స్టోర్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రం బాలాజీ గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన కార్బన్ లాక్స్ జ్యువెలరీ రెండు రోజుల జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. అందమైన డైమండ్, గోల్డ్, సిల్వర్ జువెలరీ తో పాటు దేవుళ్ళ విగ్రహాలు ,కిరీటాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సుమారు 5వేల రకాల డిజైన్లతో అన్ని రకాల బంగారు ఆభరణాలను ఎగ్జిబిషన్ లో ఉంచామన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు వారు మెచ్చిన డిజైన్లలో ఆభరణాలు తయారు చేసే అందించడం జరుగుతుందన్నారు. సొంత తయారీ కావడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలను నిర్ణయించి అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో రెండు రోజులపాటు కొనసాగే జువెలరీ ఎగ్జిబిషన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# గిరిజనులకు బడ్జెట్‌లో అన్యాయం : ఇస్లావత్ రామచంద్రనాయక్



**హాలియా, మార్చి 22 జనంసాక్షి:**
రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని గిరిజన నాయకుడు, రాష్ట్ర మాజీ ట్రైకార్ సంస్థ అధ్యక్షుడు ఇస్లావత్ రామచంద్రనాయక్ విమర్శించారు. ఆదివారం హాలియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి సంవత్సరం గిరిజనులకు కేటాయించే నిధులను పెంచాల్సిన పరిస్థితిలో ఈసారి తగ్గించడం ఆందోళనకరమన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల హామీలను నమ్మి గిరిజనులు మద్దతు ఇచ్చారని, అయితే గత రెండున్నర సంవత్సరాల పాలనలో గిరిజనులకు ఎటువంటి ప్రయోజనం కలగలేదని పేర్కొన్నారు.మైదాన ప్రాంతంలోని ఐదు జిల్లాల్లో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ప్రతి గిరిజన తండా అభివృద్ధికి ఏటా 25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు నిధులు కేటాయించలేదని విమర్శించారు.రాష్ట్రంలో సుమారు 60 లక్షల గిరిజనులు ఉన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వంలో గిరిజనులకు మంత్రి పదవులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అనేక హామీలు అమలు చేస్తామని చెప్పినా ఇప్పటివరకు ఒక్కటీ నెరవేర్చలేదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో గిరిజనులకు ప్రాధాన్యతనిస్తూ మంత్రి పదవులు ఇవ్వడంతో పాటు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధికి నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ప్రస్తుతం గిరిజన అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో గిరిజనులు తమ నిర్ణయాన్ని స్పష్టంగా తెలియజేస్తారని అన్నారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జటావత్ రవి నాయక్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ జయరాం నాయక్, సర్పంచ్ బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం కాదు..
# భస్మాసుర హస్తం



**చంద్రుగొండ, మార్చి 22(జనంసాక్షి):** గారడి మాటలు 420 హామీలు తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అభయహస్తం అంటూ ప్రజలను నమ్మించి బస్మాసుర హస్తాన్ని వారిపై ఉంచి అభివృద్ధికి తూట్లు పొడిచారని మాజీ జెడ్పిటిసి కొనకండ వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని మాటలు ఘనమని ఎద్దేవా చేశారు. హామీలు ఏమయ్యా అని ప్రశ్నించే వారిపై దాడులు చేస్తున్నారని గత బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో ఏనాడు ఎవరిపై ఎటువంటి దాడులకు ,విమర్శలకు గాని తావివ్వకుండా పరిపాలన చేశామని అన్నారు. చెరువుల అభివృద్ధి చేసి వ్యవసాయాన్ని పండగ చేసి చూపించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేని అన్నారు. విద్యుత్ సంక్షోభం లేని రాష్ట్రంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొత్త పంథా లో కొనసాగించి అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరుకుల్ల సత్యం, మాజీ గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా, మండల నాయకులు మేడా మోహన్రావు భూపతి రమేష్, రాఘవులు సురా వెంకటేశ్వర్లు శ్రావణ్ వీరన్న పూసం వెంకటేశ్వర్లు బాలు ఉగ్గం శీను వాసు మందా అనిల్ వంకాయలపాటి బాబురావు కెలోత్ శీను మల్లెంపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ కవి, రచయిత డాక్టర్ ఎర్ర హరికృష్ణకు ఘన సన్మానం

**తుంగతుర్తి మార్చి 22 (జనంసాక్షి)** తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, జ్యోతిష్య పండితుడు డాక్టర్ ఎర్ర హరి కిషన్ కు ఉగాది సమ్మేళనం లో పలువురు ఘనంగా సన్మానించారు, ఈ మేరకు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య స్వగ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆదివారం జరిగిన ఉగాది సమ్మేళనం లో డాక్టర్ ఎర్ర హరి కిషన్ పాల్గొని కవితలు వినిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, విఠలాచార్య-విభవం అనే శీర్షికల ఆయన సీస పద్యాలతో చేసిన కవితా గానం పలువురుని ఆకట్టుకుంది ఈ సందర్భంగా ఆయనను ఘనంగా ప్రశంసా పత్రం తో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కూనూరు లక్ష్మణ్ ,విశిష్ట అతిథిగా అధికార భాషా సంఘం సంచాలకులు శ్రీ ఏనుగు నరసింహారెడ్డి, ఐఏఎస్ , శ్రీ తందు కృష్ణ కౌండిన్య , డా. శ్రీ పోరెడ్డి రంగయ్య , శ్రీ సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు.



## న్యూడెమోక్రసీ నాయకులను విడుదల చేయాలి

**టేకులపల్లి,మార్చి 22(జనంసాక్షి):** ఖమ్మం ప్రాంతంలోని వెలుగుమట్ల గ్రామంలో ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేసిన నేపథ్యంలో వారందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ బంధుకుపిలుపు నివ్వడం జరిగిందని,ఇట్టి బందును పోలీస్ అడ్డుకొని బీభత్సం సృష్టించి సిపిఐ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,జిల్లా నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, వై ప్రకాష్,జానకి,రమేష్, మోహన్ రావు తదితర 50 మందిని నాయకులను అరెస్టు చేశారని,వారిని భేషరత్తుగా వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆదివారం సిపిఐ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,.సిపిఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ ప్రభుత్వం పేదవారి ఇళ్లను కూల్చివేసి వారి మనోవేదనను మూట కట్టుకుందని అన్నారు.అరెస్టు చేసిన నాయ కులను బాషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ, భూక్య కీర్యా, బానోతు వెంకట్రామ్, గుగులోతు రామచంద్రు, భూక్య సైదులు,ఈసం సందీప్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

**బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు, బీసీ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకుడు కూరాకుల వెంకటేశ్వర్లు**

**హాలియా, మార్చి 22 జనంసాక్షి:** రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించకుండా ప్రభుత్వం అన్యాయం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు, బీసీ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకుడు కూరాకుల వెంకటేశ్వర్లు విమర్శించారు. హాలియాలో వివిధ బీసీ సామాజిక సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 కామారెడ్డి ప్రకటనలో ప్రతి సంవత్సరం బీసీల అభ్యున్నతి కోసం 20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని, ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో ఆ హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇతర వర్గాలకు ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని, వివిధ సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని ఆరోపించారు. గ్రామపంచాయతీల్లో గౌడ కులస్తులకు ఈత చెట్ల పెంపకం కోసం భూమి కేటాయిస్తామని చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా బీసీలు చైతన్యం చెంది రాబోయే ఎన్నికల్లో తమ నిర్ణయాన్ని స్పష్టంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముదిరాజ్, మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, నాయి బ్రాహ్మణ తదితర సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## జూకంటి వెంకటయ్యకు డాక్టరేట్



**వలిగొండ, మార్చి 22 (జనంసాక్షి)** మండలంలోని నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన జూకంటి వెంకటయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలో చేసిన పరిశోధన గ్రంథానికి గాను పీహెచ్డీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. విశ్వవిద్యాలయ సహ ఆచార్యులు డాక్టర్ ఎం రమణ పర్యవేక్షణలో ఏ రోల్ ఆఫ్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఇన్ గవర్నెన్స్,రూరల్ డెవలప్మెంట్: ఏ కేస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధనకు గాను పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన రాములు ఐలమ్మల చిన్న కుమారుడు వెంకటయ్య ప్రస్తుతం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. నాతాళ్ల గూడెం గ్రామం నుంచి పీహెచ్డీ పట్టాను పొందిన తొలి వ్యక్తి ఇతనే కావడం విశేషం. వెంకటయ్య తన విద్యాభ్యాసాన్ని పదవ తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వలిగొండ ,ఇంటర్మీడియట్ ప్రగతి జూనియర్ కళాశాల వలిగొండ , బీ ఏ శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల భువనగిరి , పీజీ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొనసాగించారు. వెంకటయ్య పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను పొందడం పట్ల కుటుంబ సభ్యులు , గ్రామస్తులు సహచర అధ్యాపకులు,బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడలలో యువతను ప్రోత్సహించాలి

❍ 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ❍ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా క్రీడా కిట్లు పంపిణీ

**ఖమ్మం రూరల్, మార్చి 22 (జనంసాక్షి):** క్రీడలలో యువతకు తగిన ప్రోత్సాహం అవకాశాలు కల్పిస్తే క్రీడా పరంగా దేశానికి వన్నె తేవడంలో కీలక పాత్ర పోషిస్తారని 32 వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని తన వార్డులోని క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ నెట్లతోపాటు క్యారం బోర్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతలో అంచలంచలమైన ప్రతిభ దాగి ఉంటుందని దానికి సరైన నైపుణ్యాభివృద్ధి, శిక్షణలు ప్రభుత్వం కల్పించడం ద్వారా వెలికి తీయవచ్చునన్నారు. ఇలా చేయడం ద్వారా క్రీడలతో పాటు విద్యపై మక్కువ ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా యువతకు ప్రోత్సాహం కల్పిస్తే మంచి ఫలితాలు



అందుతాయి అన్నారు. దీంతో క్రీడలు , విద్యా, సాంకేతిక రంగాల్లో యువత ఆత్మవిశ్వాసం పెరిగి సమాజ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు . మున్సిపాలిటీ తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారి నైపుణ్యాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి

**అమెరికా యుద్ధోన్మాదానికి స్వస్తి చెప్పాలి సీపీఐ(ఎం) మాజీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం మార్చి 22. ( జనంసాక్షి):** యుద్ధోన్మాదంతో అమెరికా,ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని,పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని అల్లం దేవిచెరువు గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్,ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజిమన్ నేతనుహు ప్రపంచ రౌడీ ల లాగ ఇరాన్ పై దుర్మార్గంగా యుద్ధం చేస్తున్నారన్నారు.ఇరాన్ పై జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు.ఇరాన్ అధ్యక్షుడు ఖమేని ని చంపినా మోడీ ఖండించలేని దుర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. యుద్ధాల వల్ల పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచడం వల్ల దేశ ప్రజలు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా చిరు వ్యాపారస్తులు ఉపాధి కోల్పోతున్నా



న్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు జనగల నర్సింహా,గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, గుండులింగాస్వామి, జనిగల పద్మ, ఉప్పల పెల్లి బాలు, గుండు నర్సింహా, బి. నర్సిరెడ్డి, వెంకటేష్, ప్రభాకర్,గుండు జంగయ్య, రామాంజయ్య, గంగాదేవి పుష్పమ్మ, బి. పుష్పమ్మ, దశరత, జె.విష్ణు తదితరులు పాల్గొన్నారు.